## విద్యను ప్రసాదించే గురువులకి ఈ కాలం పిల్లలు ఇస్తున్న గురుదక్షిణ?

# లెట్ మికిల్ యు




రాయన్నబోనులో సింహంలా తిరుగుతున్నాడు ఆ గదిలో మోహిని ఏడుస్తూ చెబుతూవుంది—

ఆమె చెప్పిన మాటలు వింటూవుంటే రాయన్న కడుపు భగ్గున మండుతోంది— రక్తం మరుగుతున్న సల్ఫ్యూరిక్ ఏసిడ్‌లా పొగలు చిమ్ముతూ వుంది.

“మూణ్ణెల్ల క్రితం ఓరోజు స్కూల్లో లేటయింది. అందరూ వెళ్ళిపోయారు. ‘త్రికోణమితి’ చెప్పించుకుంటూ నేను కృష్ణమోహన్ మేష్టారి దగ్గర వుండిపోయాను. చిరుచీకటి పడుతూవుంటే నాకు భయం వేసింది. “నేను వెళతానండీ—” అని లేచాను. మేష్టారు నా చెయ్యి పట్టుకున్నారు— నేను ఆశ్చర్యంగా ఆయనకేసి చూశాన. రైలింజన్‌లో కాలుతున్న రైలు బొగ్గులా ఎర్రగా వున్నాయి ఆయన కళ్ళు.

బయట మబ్బు పట్టి వాన కూడా పడుతోంది.

“మోహినీ! ఇప్పుడే మొగ్గవిప్పిన గులాబీలా వున్నావు. అంగంగాలలో పొంకం, చక్కటి బిగువైన వంపులు నిన్ను చూస్తూవుంటే నాకు మతిపోతోంది—” అన్నారాయన— “మేష్టారూ! మీరు నాకు దేముళ్ళాంటివారు. మీ భార్య లలితకి తెలిస్తే— మా పెద్దవాళ్ళకు తెలిస్తే చంపేస్తారు. చాలా కష్టమైన “త్రికోణమితి” చెబుతున్నారని ఇంతసేపు ఆగాను— కాని—”

అందుకాయన అన్నారు— “నీకు త్రికోణమితి చెప్పాను. ఇంకో త్రికోణం గురించి చెబుతాను— అహ— ప్రాక్టికల్‌గా



చూపిస్తాను అంటూ నన్ను వాటేసుకున్నారు. పిడిరాయిలాటి ఆయన వక్షం నా వక్షాన్ని నలిపేసింది. నేను బిత్తరపోయాను— అలాటి టైములో నావోణీ, పరికిణీ లాగేసారు. నన్ను— నన్ను—''

రాయన్న పచారు ఆపి అన్నాడు.

''ఆ రోజే ఎందుకు చెప్పలేదు?''

''భయంవల్లా— కృష్ణమోహన్ మేష్టారికి

మంచి పేరుంది. నా స్నేహితులని ముగ్గురిని కాలేజీ నుండి సస్పెండు చేశారు— ప్రవర్తన బాగా లేదని— అలాటి ప్రిక్షు మనిషి మీద ఏం చెప్పినా ఎవరూ నమ్మరు—''

ఆ తర్వాత రాయన్న అడిగాడు. ఏ తండ్రీ కూతుర్ని అడగలేని ప్రశ్న—

''ఆ రోజు ఒక్క రోజేనా— లేక రుచి మరిగిన పులిలా—''

''భయపెట్టి ప్రతీరోజు నన్ను దోచుకునేవాడు. ఒక్క శని, ఆదివారాలు తప్ప. నాకు—నాకు— ఇప్పుడు అనుమానంగా వుంది. ఈసారి ఇంకా పీరియడ్స్ అవలేదు— రెండు వారాలు దాటిపోయింది—''

మోహినే మళ్ళీ అంది—

''ఆయన మీకు రాజకీయ ఉపన్యాసాలు రాసిచ్చేవారట. మీరు చాలా మెచ్చుకునేవారట. ఓసారి పొరుగూరు వెళ్ళినప్పుడు, ''పంతులూ! వుపన్యాసం బాగా రాత్తావు. మరి భోజనంలో ఏంటూ పిట్ట తిండి. ఓ పట్టుపట్టాలి—'' అన్నారట మీరు. ఆ విషయం కూడా చెప్పారు—''

రాయన్నకు గుర్తుకు వచ్చింది. ఆ మాటలు తను కృష్ణమోహన్‌తో అన్నాడు... కొద్దిగా వున్న అనుమానపు తెర వీడిపోయింది. కూతురి మాట మీద గురి కదిరింది. ''అయితే ఆ మేష్టార్నాకొడుకు, తన కూతురితో, స్కూలుల్లో... చాలా పెద్ద సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలనుకున్నాడు. వీలైతే ఫారిన్ అల్లుణ్ని తెచ్చుకోవాలని ప్లాను వేశాడు. కృష్ణమోహన్ దొరపండులాంటి మోహినిని కాటేసాడు.

''ఆనాకొడుకు ఇప్పుడెక్కడున్నాడు?'' అడిగాడు రాయన్న.

''ఊరెళ్ళారు భార్యతో కలసి. రేపు రాత్రి బస్సుకు వస్తారుట.''

రాయన్న ముఖంలో ఓ నిర్ణయం కనపడింది. పగబట్టిన పాము చహరా, మనిషి కవిపెట్టలేక పోవచ్చు. పాము పిల్ల ఇట్టే పసిగట్టగలదు.

''సరే! నువ్వెళ్ళు! అవసరమైతే లేడీ డాక్టరుకు చూపిద్దాం—''

నవ్వుతూ బయటకు వచ్చింది మోహిని. మనసులో అనుకుంది. ''లేడీ డాక్టరు అవసరం లేదు— నాన్నా—''

మోహిని కన్యాత్వం చెక్కుచెదరలేదు!

ఆమె ఇంకా అనాఘ్రత పుష్పమే!!

** ** **

జలజ, కనకం, సరోజ, పద్మ, మోహిని సమావేశమయ్యారు.

''ఈ మేష్టారి పీడ ఎప్పుడు విరగడవుతుందో— నేనూ, రమేష్ సర్దాగా కబుర్లాడుకుంటే, పట్టుకుని మమ్మల్ని సస్పెండు చేయించాడు—'' జలజ అంది కోపంగా.

రమేష్‌తో జలజ సరదా కబుర్లేమిటో అందరికీ తెలుసు!

''నేను గ్లూకోజు పొట్లాలు తెచ్చుకున్నాను— దాహం వేసినప్పుడు తినొచ్చని. అదేదో డ్రగ్స్ అని నన్నూ సస్పెండు చేయించాడు రాస్కెల్—'' సరోజ అంది.

అక్కడున్న అందరికీ తెలుసు సరోజ వాడిన 'గ్లూకోజ్' ఏమిటో!!

''మేమేం చేసాం. మా బోయ్ ఫ్రెండ్స్

తో తోటలో పార్టీ చేసుకుంటున్నాం. ఆఫ్ కోర్స్— అక్కడ కొంత 'మిక్సప్' అయి నాబోయ్ ఫ్రెండు కనకకూ కనక తాలుకూ అతను నాకూ వచ్చాడు'' పద్మ అంది.

అందరికీ తెలుసు— అది ఒక ఆర్గీ! అవి— చీకటిలో రాత్రిపూట జరుపుకునే పార్టీ అదేం పార్టీయో అందరికీ తెలుసు!!!

అందరూ కృతనిశ్చయంతో వున్నారు. పగతో వున్నారు. కృష్ణమోహన్‌కు బుద్ధి చెప్పాలి.

''మా నాన్నకి ఓ కట్టుకథ చెప్తాను. దాంతో మిగిలిన విషయాలు ఆయనే చూసుకుంటాడు—'' మోహిని అంది.

''ఏమే! ఆయన్ని కొడతారా?'' పద్మ అడిగింది.

''ట్రాన్స్‌ఫర్ చేస్తారా?'' జలజ అడిగింది.

పాపం వాళ్ళెవరికీ తెలియదు. రాయన్న శిక్ష అతి దారుణంగా వుంటుందని.

చాలా హైలెవల్లో కూతురు పెళ్ళి చెయ్యాలని ఆయన ఆశ. అది నేలమట్టం అయ్యే సూచనలున్నాయి.

రాయన్న కృష్ణమోహన్‌కి వేసిన శిక్ష! మరణ శిక్ష!

అది ఒక్కరికే తెలుసు— అది మోహిని!


** ** **

మర్నాడు తెల్లవారుతూనే వూరిలో కలకలం! బోదె కాలువలో గళ్ళచొక్కా, నల్లపేంటూ వేసుకున్న యువకుడి శవం!! మొహం గుర్తు పట్టకుండా రాళ్ళతో చితగొట్టారు. పోలీసులు వచ్చారు. ఊర్లో వాళ్ళని ప్రశ్నించారు. శవాన్ని ఎవరూ గుర్తు పట్టలేదు.

రాయన్న ముఖంలో క్రూరమైన చిరునవ్వు గబుక్కున వెలిగి ఆరిపోయింది.

అది మోహిని ఒక్కతే చూడగలిగింది—

ఆమె ముఖంలో కూడ క్రూరమైన



చిరునవ్వు. భయంకరమైన కాలనాగు రాయున్న. పాము పిల్ల మోహిని.

"కృష్ణమోహన్! నువ్వంటే నేను పడిచచ్చాను. నా ప్రేమను తిరస్కరించావు. నేను గురువును— నువ్వు విద్యార్థినివి అన్నావు. నా వ్యవహారం శృతిమించితే మా నాన్నకు చెబుతానన్నావ్! ఆ పని నేనే చేసాను. ఇప్పుడు పంట కాలువలో బురద నీళ్ళలో తలపెట్టి పడుకున్నావ్! రాయున్న కూతురు మోహినితో పేచీ పెట్టుకుంటే ఎవరికయినా ఇంతే!—"

ఆ రోజు జాయినవవలసిన కృష్ణమోహన్ వారం దాటినా రాలేదు. మోహిని స్నేహితులకంతా సంతోషించారు. కొరకరాని కొయ్య, డిసిప్లేనేరియన్ కృష్ణమోహన్ పీడ విరగడయింది.

కాని!

పది రోజుల తర్వాత!

పట్టపగలు!!

బస్సు దిగి, కాలవ గట్టమ్మంటే వస్తూన్న ఆకారాన్ని చూసి, రాయున్ననోటిలో చుట్ట జారి క్రింద పడింది.

లలితతో కలిసి కృష్ణమోహన్ వస్తూ వున్నాడు.

నెమలి కంఠం రంగు చీరె, వంగ పండు రంగు రవికతో లలిత. గళ్ళ చొక్కా, గ్రే కలర్ పాంటుతో కృష్ణమోహన్!

ఆ వార్త మోహినికి తెలిసింది— సరోజకూ, జలజకూ, కనకానికి, పద్మకి!

మరి పిల్ల కాలువలో, తల చితికిన ఆ దౌర్భాగ్యుడెవరు?"

కథ మళ్ళీ మొదటి కొచ్చింది.

ఆ సాయంత్రం రాయున్న పెద్దగా నిట్టూర్చి అన్నాడు— "అమ్మా! రేపు లేడీ డాక్టరు దగ్గరకు వెడదాం—"

"అవసరం లేదు— అంతా సద్దుకుంది.'' అంది మోహిని.

** ** **

రాయున్న మరోసారి ప్రయత్నం చేయదలుచుకోలేదు. మోహిని ఒక్కతే కాదు— ఇంకా నలుగురున్నారని ఇప్పుడే తెలిసింది. అలాగే తనకు తెలీకుండా ఇంకా ఎవరికయినా తెలుసా? మోహిని సమస్య ఇప్పుడు లేదన్నది కదా! ఎందుకయినా మంచిది తొందరపడకూడదనుకున్నాడు.

మోహిని మనసులో పగ తీరలేదు. ప్రళయాంతకమైన ఆ పగ, వల్మీకంలోంచి సహస్ర ఫణి, భుగభుగమని విడిచే విష జ్వాల!

ఎంత విద్యావంతురాలయినా, వున్నతురాలైనా స్త్రీకి ఒక బలహీనత వుంటుంది. చాడీలు చటుక్కున నమ్మడం. నిజానిజాలు తెలుసుకోకుండా నమ్మేయడం. రీజనింగు వుండదు. కన్విన్స్ కావడమనేది వుండదు. ఐరన్ ప్రూఫ్ సాక్ష్యం చూపినా, బ్రహ్మదేముడు చెప్పినా నమ్మరు— భర్త మంచి పొజిషన్లో వున్నా— ఓ మోస్తరు అందగాడయినా— వాళ్ళకి అనుమానం— ఎవత్తో ఎగరేసుకుపోతుందని. ఓ జనరల్ రూలొకటి వుంది. భర్తలకు కారెక్టర్ లూజ్. వాళ్ళు ఇట్టే బుట్టలో పడిపోతారు— అని

సెగకు కరిగిపోయే నెయ్యిలా, అనుమానాగ్నిలో కరిగిపోతారు. ఆ విషయంలో

మోహినికి తెలుసు— మళ్ళీ తన కథ మొదలు పెట్టింది— రాయన్నతో కాదు— కృష్ణమోహన్ భార్య లలితతో.

ఒకే నీటి బిందువులా కలిసిపోయిన కృష్ణమోహన్, లలితల మధ్య ఓ పెద్ద సింధువు అడ్డుగా నిలిచింది. అనుమానం అంకుశంలా పొడిచింది. నిప్పుకు గాలిలా జలజ, పద్మా, కనకం అణువులాంటి అనుమానం, మహోర్ణవమైంది.

కృష్ణమోహన్ రాసలీలలు (!) కథ కథలుగా, రుచులు రుచులుగా చిలపలవలుగా వర్ణించారు. సాక్ష్యాలుగా ఉత్తరాలు— వాళ్ళు సృష్టించినవే. ఫోటోలు— కనక బోయ్ ఫ్రెండు సహకరించాడు— కృష్ణమోహన్ హైటే అతను. గళ్ళ చొక్కా నల్లపేంటు— కృష్ణమోహన్ తొడుక్కునలాటివే, వేసుకుని, మోహినితో దగ్గరగా—

"మోహినీ! మన టార్గెట్ కృష్ణమోహన్ కదా! అది వదిలేసి లలితను పట్టావేంటి?—" జలజ అడిగింది మోహినిని ఓ రోజు.

"కృష్ణమోహన్ ఇప్పటికీ మన టార్గెటే — ఇంటిలో పోరు భరించలేక దుర్భర నరకం అనుభవించాలి— మన పగ అల్లా తీరుతుంది" అంది.

ఆమె అనుకోనిది మరొకటి జరిగింది.

మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో!

కృష్ణమోహన్ ఇంటిలో మంటలు!!

లలిత వళ్ళంటించుకుంది!!!

పరుగు పరుగున జనం వచ్చారు— నీళ్ళు పోసి మంటలార్పారు. లలిత శరీరం బొబ్బలెక్కిపోయింది.


కృష్ణమోహన్ వచ్చాడు— 'లలితా' అని అరిచాడు వూరు ప్రతిధ్వనించేలా.

లలిత రాసిన వుత్తరం గదిలో టేబులు మీద.

"నన్ను మరిచిపోండి— (ఎలాగూ మరచిపోయారు కదా!) మీకిష్టమైన మనిషితో సుఖంగా వుండండి— అదే నా ఆఖరి కోరిక—"

కృష్ణమోహన్‌కు అర్థం కాలేదు—

## భీమా



భార్య భర్తతో అనునయంగా చెప్పింది.

"లక్ష రూపాయలకు ఎల్.ఐ.సి. పాలసీ తీసుకోండి. రోజులు బాగాలేవు.

"ఎందుకే?"

"నేను మళ్ళీ పెళ్ళి చేసుకోవాలంటే కట్నం ఇవ్వడానికి డబ్బులు కావాలిగదండీ..."

"ఆ...!"

–కంబలి (ఆదోని)

చీమ తలంత అనుమానమే లేదు— ఎలా అర్థం అవుతుంది? లలిత మనసు విరిగిందా? ఎందుకు?

పెళ్ళాని కాటికి చేర్చాడు. సగం పని ఇంటిలోనే అయింది. మళ్ళీ రెండోసారి అదే పని చేసాడు. మొదటిసారి జరిగినది దౌర్భాగ్యం. రెండోసారి కట్టుబాటు.

కృష్ణమోహన్ స్కూలు మానేసాడు. నిశ్శబ్దంలో, లలిత మౌనరాగాల్ని వింటూ, గత స్మృతులు గుర్తు చేసుకుంటూ, లోకంతో పని లేకుండా జీవచ్ఛవంలా పడివున్నాడు

నవ్వుతూ లోకం తిరుగుతూనే వుంది. మరీ తుళ్ళిపడుతూంది మోహిని. ఆమె వెనక పరిచారికలలా సరోజ, జలజ, కనకం పద్మ.

స్కూలుకి వెడుతూ వెడుతూ కృష్ణమోహన్ ఇంట్లోకి తొంగిచూశారు.

"పాపం మేష్టారు! ఎలా అయిపోయారు?"

"ఎంత స్ట్రిక్టుగా వుండేవారు?"

"మనని పస్పెండు చేసారు కదే!!"

"పొరపాటున బతికారు. ఇప్పుడు చస్తున్నారు—"

మబ్బులు విడిపోతున్నాయి. మకిలి పట్టిన అద్దం శుభ్రంగా అయింది. లలిత వెన్నలాటి మనసు కలుషితమవడానికి కారణం తెలిసింది!

కృష్ణమోహన్ కళ్ళు తెరిచాడు.

జరిగినది వూహించగలడు. లలిత ఎందుకిలా చేసిందో తన ఇంటి ముందు తరచు వీళ్ళందరూ ఎందుకు కన్పించేవారో అర్థమయింది. ఉత్తరంలో— "మీకిష్టమైన మనిషితో వుండండి—"

ఇది ఈ యుగంలో విద్యార్థి ఉపాధ్యాయుడికిచ్చే గురు దక్షిణ! అదీ వాళ్ళ కృతజ్ఞత!! క్రమశిక్షణకు రివార్డ్!!!

లలితను కాపాడుకోలేని తన అజాగ్రత్తకు తనకే అసహ్యం వేసింది!!

పెల్లుబికిన కోపంతో గట్టిగా అరిచాడు— కృష్ణమోహన్!

"అమ్మాయిలూ! మిమ్మల్ని చంపనివ్వరూ!"

తెలిసీ తెలియని స్థితిలో, ఏ కాలేజీ అమ్మాయిని చూసినా, అలాగే అంటూ వెంటాడుతాడు— తరుముతాడు— మానేస్తాడు. పిచ్చిగా ఆకాశంలోకి చూస్తాడు

"అమ్మాయిలూ! మిమ్మల్ని చంపనివ్వరూ!"

